
అడల్ట్స్ ఓన్లీ కథ!

# లక్ష్మణరే

సూటిగా ఆవె కళ్ళలోకి చూశా తను.
చూపులు ముడివడ్డ యి. తెలియని స్ది దో బలమైన
తెరలా కమ్ముకునేస 3కి... అప్రయత్న గా ఆమె కన్రె
ప్పలు, బరువెక్కి ప లిపోయాయి. చెక్క ళ్ళు ఎరుపె
క్కాయి. పెదవులు అదరసాగాయి.
కందిన ఆమె చెం ల్ని చూస్తే అతనికె దుకో భయం
వేసింది. 'ఇంతలోనే ఏమైందబ్బా! చెంప మీద ఏమిటీ
ఎరుపు?' అనుకుం టూ ఆమె చెంపకి త చేతిని
ఆన్చాడు అదేమిటో తెలుసుకోవాలన్న ఉద్దేశంతో.
ఆ స్పర్శకి ఆమె ఒళ్ళు ల్లుమంది. అతనికి నరా .. అంత
రాల్లో-'జిల్లు'మంది. శరీర కి 'షాక్' తగిలినట్టయినా తినిమాత్రం వెనక్కి
తీసుకోవాలనిపించలేదు. ఆ బుగ్గల్ని అలా నిమురుత టే, సరిగ్గా అదే
క్షణంలో అతని దృష్టి పగడ ల్లాంటి ఆమె పెదవుల మీద పడింది. అవి
ఎర్రగా..తళ తళ మెరుస్తున్న యి. ఆ'తడి' పెదవుల్లో రిన తేనో లేక అధ
రాల న చి కురుస్తున్న అమృతమో అతనికి అర్థం
కా దు. 'ఒక్కసారి రుచి చూ ?' అనిపించింది.
వంగి ఆమె పెదవుల్ని
అందుకున్నాడు.
చెలి పెదవుల్లో



ఉన్నది
సుధో, మధువో అర్థం
కాలేదుకానీ అంతకు మించి
మాధుర్యమేదో ఉందని
మాత్రం అనుభవమైంది. చి
చూస్తున్నకొద్దీ..వేడిగా... డిగా..మెత్తగా..మత్తుగా.. పారవశ్యంలోంచి
అతనిక బయటపడలేదు. రింతగా ఆమెని హత్తుకు యాడు. ఆ
క్షణంలో బలిష్టమైన అతని చేతులు నిస్సహాయమైనట్టు ఆమె నడుము
మడతల్లోనే ఆగిపోయాయి.
లేతీవెల్లాంటి ఆమె
చేతులు ఆలంబన
కోసం విశాలమైన
అతని భుజాల్ని పెనవే
శాయి. మబ్బువాటు
జాబిలిలా అతని కౌగిట్లో
ఆమె!... మల్లెతీగకి పంది
రిలా ఆమె చుట్టూ
అతను!
క్షణక్ష
ణానికీ
పెదవుల
మీద అధికమౌతున్న వత్తిడి. తమ మధ్య గా
కూడా చొరరాదన్నంత బలంగా బిగుస్తున్న
కౌగిలి. ఆ ఒత్తిడికి ఆమెకి ఊపిరి
అందడం కష్టమైపోతూంటే, పారవశ్యం
లోంచి బయటపడి..అదిరిపడి..
త్తుగా కళ్ళు తెరిచింది శ్రీలేఖ.
ఉక్కిరిబిక్కిరిగా అనిపించ
డంతో దిగ్గున లేచి కూర్చుంది.
పైన సీలింగ్ ఫ్యాన్ ఫుల్‌స్పీడ్‌లో
తిరుగుతోంది. అయినా ఆమెకి
మటలు పట్టాయి. ఒళ్ళంతా
నూటైదు డిగ్రీల జ్వరం ఉన్నట్టు
కాలిపోతోంది. అది జ్వరం కాద
ఆమెకి తెలుసు. ఆమాటకొస్తే
రెండు నిమిషాల క్రితం వచ్చిన క
వల్లే తననీ కష్టాలన్నీ చుట్టుముట్టా
యని కూడా ఆమెకి తెలుసు. క
గుర్తొచ్చేసరికి ఆమెకి మళ్ళీ ఒళ్ళు
క్కింది. చచ్చేంత సిగ్గేసింది. సి
సిగ్గుగా నవ్వుకుంది. ఎందుకో..ఆ
క్షణంలో ఆమెకి మంచం మీద ఉం
బుద్ధి కాలేదు. బయట వర్షం కురుస్తు
చప్పుడూ, చూరునుంచి నీళ్ళు ధారా
తంగా కారుతున్న శబ్దం స్పష్టంగా వినిపిస్తున్నా
మెల్లగా మంచం దిగి నిశ్శబ్దంగా నడుస్తూ వెళ్ళి
తలుపు తీసింది.
వరండాలోకి అడుగుపెట్టగానే చల్లని ఈదురు
గాలి వర్షపు జల్లుతో కలిసి ఈడ్చికొట్టింది. వేడెక్కి
ఆమె శరీరానికి అదెంతో హాయినిచ్చింది.
'అబ్బ! ఎంత చక్కటి కలో!' మసక చీకట్లో
వర్షపు ధారల్ని చూస్తూ అనుకుంది.
త్తుగా ఆమెకి వసుమిత్ర గుర్తొచ్చాడు.
మిత్ర ఆమెకి క్లాస్‌మేట్. ఇద్దరూ ఒకే
కాలేజీలో డిగ్రీ చదువుతున్నారు. మి

**అగస్త్యప్రగడ హేమంత**

చదువులోకన్నా మిగతా విష యాల్లో చురుగ్గా ఉంటాడు. ముఖ్యంగా కవిత్వం బాగా రాస్తాడు. కాలేజీ మా గజైన్‌లో అతని కవితలు చూ సాకనే శ్రీలేఖ అతని మీద మనసు పడింది.

''నేనూ కవిత్వం రాయ లనుకుంటున్నాను. అందు కు మీ సలహాలు కావాలి'' అంటూ అతనితో పరిచయానికి పునాది వేసింది.

పరిచయం జరిగిన వార ంకే అతను పసిగట్టేశాడు ఆ మె తన దగ్గరకి వచ్చింది రాతలు నేర్చుకోవడ ం కోసం కాదు. ఇంకదేనికో నేమో! అని. అటు తర్వాత- వాళ్ళ పరిచయం ( ప్రేమగా మారు) చెందడానికి ఎట్టే కాలం పట్ట లేదు.

అలా మొదలైన ఆ ప్రేమ కలయినప్పుడల్లా ఎక్కడో ఒకచోట కలుసుకోవడం, కలిసిన ఆ కాసేపూ ఆ ప్యాంగా ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకుంటూ గడపడం, లేదూ..కామా, ఫుల్‌స్టాప్ లేకుండా ఏవేవో ఎంతో మాట్లాడేసుకోవడం..ఇలా గడిచిపోతోం ది. ఏనాడూ ఏకాంతంలో అతను తనని ఏదో చెయ్యాలని ఆమె అనుకోలే దు. అతను సైతం అలా కోరుకున్నట్టు ఆమెకి ఎప్పుడూ అనిపించలేదు.

కనీసం...ఏదోలా ఒక ర్నొకరు తాకా లన్న ఆలోచన కూడా వాళ్ళలో ఇంకా కలగలేదు. అలాంటి సందర్భంలో హఠాత్తుగా ఇలాంటి కల రావడం ఆమెకి చాలా ఆశ్చర్యం కలిగించింది.

అసలు..ఏమిటి కలకి అర్థం? నిజంగా తనకి అతనిపట్ల అలాంటి కోరిక ఉందా? మరి ఏనాడూ అలా అనిపించలేదే? బహుశా మనసు అట్టడుగుపొరల్లో ఎక్కడో నిగూఢంగా నిక్షిప్తమై ఉంటుంది. అది అలా అలా విజృంభించి చివరకి ఈరోజు ఇలా కలరూపంలో బయటపడింది. అంటే తనూ తన మనసూ గాడి తప్పుతున్నాయన్నమాట. ఆలోచిస్తుంటే ఆమెకెందుకో భయం వేసింది. గట్టిగా తల విదిలించి చుట్టూ చూసింది. వర్షం మరింత పెరిగినట్టుగా తోచింది. ఇక అక్కడ నిలబడలేనట్టు లోపలికి వచ్చేసింది.

మంచం మీద వాలిందన్న మాటేగానీ శ్రీలేఖకి నిద్రరాలేదు. కళ్ళముందు 'ఆ కలే' రంగురంగుల్లో రమణీయంగా కనిపిస్తోంది. వసుమిత్ర గుర్తొచ్చినప్పుడల్లా ఒళ్ళు ఝల్లుమంటోంది. ఆ వెంటనే 'ఒళ్ళు' మొత్తం వింత చెమర్పుకి లోనవుతోంది. ఆమెకెందుకో ఒళ్ళు విరుచుకోవాలనిపించింది. విరుచుకుంది. ఒక్క క్షణం తృప్తిగా అనిపించినా మరుక్షణమే మళ్ళీ అసంతృప్తి చుట్టుముట్టింది. ఏదో 'ఆసరా' కావాలనిపించింది. ఒంటరిగా ఉండలేదనీ అనిపించింది. ఎవరో- రావాలనిపించింది. వచ్చి..ఏదేదో చెయ్యాలనిపించింది. అలాటికప్పుడు ఆమెలో మెరుపులా చెలరేగిన ఆ భావాల్లో 'ఎవరో, ఏదో' అన్న పదాలన్నింటికీ 'వసుమిత్రే' సమాధానం అన్న నిజం కూడా ఆమెకి తెలిసింది.

'నిజమే! అతను తనక్కావాలి. అతనే లేకపోతే తనుండలేదు' బలంగా మనసులో పదేపదే అనుకుంది. అప్పుడు తృప్తిగా..మనసంతా తేలిగ్గా అనిపించడంతో హాయిగా నిట్టూర్చింది.



## కోటీశ్వరి సిమ్రాన్

**నిన్నమొన్నటి వరకూ ముంబాయిలో అతి సామాన్యమైన గ్లామర్‌స్టార్‌గా వున్న సిమ్రాన్ ఇప్పుడు కోటీశ్వరురాలు. ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందినప్పుడు కూడా తాను తెరపై ఇంతగా వెలిగిపోతానని ఊహించి వుండదు సిమ్రాన్. ఏబిసి ఎల్ సంస్థవారు తీసిన హిందీ సినిమాతో బాలీవుడ్‌లో ప్రవేశించి ఆనక తెలుగులోకొచ్చి, తర్వాత తమిళంలోకి వెళ్లి టాప్ స్టార్‌గా వెలిగిపోతోంది సిమ్రాన్.**

**-శ్వేత**

★★★

''నిజం..నీమీదొట్టు!'' ఆమె కళ్ళలో కళ్ళు పెట్టి సూటిగా చూస్తూ చెప్పాడు వసుమిత్ర.

అతనంత నిజాయితీగా చెప్పినా కూడా ఆమె నమ్మలేకపోయింది. అలా అని అతను చెప్పిందంతా అబద్ధం అని కొట్టి పారేయాలనిపించలేదు. అతను బాధ పడతాడని కాదు. ఇది కాకతాళీయమైన సంఘటన కాదన్న గట్టినమ్మకం వల్ల ఆమెకి వచ్చిన రొమాంటిక్ కలలాంటిదే అతనికీ వచ్చింది. అదీ..ఆమెకి వచ్చిన రాత్రే. అయితే శ్రీలేఖ తన కలలో ముద్దుల్తో ఆగిపోతే, వసుమిత్ర మాత్రం కలలోనే రెచ్చిపోయాడు. 'స్వర్గం'లో విహరించేసిమరీ వచ్చాడు. అతను కలిసిన వెంటనే, ముందుగా ఆమెకి ఆ కల గురించే చెప్పాడు. ఆమె నమ్మలేదు. నమ్మించడానికే అతను తాపత్రయపడుతున్నాడిప్పుడు.

''నువ్వేమో ఇలాగే, పరికిణీ ఓణీలో వచ్చి నా దగ్గర కూర్చున్నావ్. నేనేమో ఇలా నీ 'దగ్గర'గా కూర్చున్నాను. అప్పుడెందుకో..హఠాత్తుగా నిన్ను ముట్టుకోవాలనిపించింది. ముట్టుకున్నాను. ఆ తర్వాత నీ బుగ్గల మీద, పెదవుల మీద, మెడవంపులో, నడుము మడతలో...'' అతను తన ధోరణిలో తాను చెప్పుకుపోతుంటే ఆమె ముఖం సిగ్గుతో కందిపోయింది. లజ్జాభారంతో ముడుచుకుపోయిన ఆమె అతన్ని వారించే శక్తిని కోల్పోయింది. చెప్పడం పూర్తిచేసి ఇటు చూసిన అతనికి సిగ్గుల మొగ్గలా ముగ్ధమనోహరంగా కనిపించిందామె. వివశుడైపో

యాడు. అసలే 'కల'ప్రభావం దానికితోడు ఎదురుగా అందంగా ఆమె! అతనిక ఆగలేకపోయాడు. మెల్లగా ఆమెకి దగ్గరగా జరిగాడు. అప్పుడు వేలితో ఆమె చుబుకం పట్టి ముఖాన్ని పైకెత్తాడు. అతని స్పర్శతో ఆమెకి ఒళ్ళు ఝల్లుమంది.

''కోపమా?'' అడిగాడు

'కాదు' అన్నట్టు తల అడ్డంగా తిప్పింది.

''మరి..మాట్లాడవేం?''

''నాకు..నాక్కూడా..అ.. ం..టి..క..లే..వచ్చింది'' అక్షరం అక్షరం కూడబలుక్కుంటూ చెప్పింది

వసుమిత్ర ఆశ్చర్యపోయా ు. సరిగ్గా నాకొచ్చిన కలలాంటిదే నీకూ వచ్చింది అంటే మనిద్దరి మన ల్లోనూ నిగూఢంగా, ప్రగాఢంగా ఒకటే కోరిక ఉందన్నమాట! యామ్ ఐ కరెక్ట్?'' సూటిగా అడిగేశాడు.

చటుక్కున తలెత్తి ఒక్క క్షణం అతని కళ్ళలోకి చూసి, చప్పున తలదించుకుంది శ్రీలేఖ. ''నాక్కూ ..అదే నిజమనిపిస్తోంది'' మెల్లగా అయినా, నిజాయితీగా చెప్పేసింది. ఆమె ఫ్రాంక్‌నెస్ అతనికి ముచ్చట కలిగించింది. ఆమె పైకి లేచింది.

''ఏమిటి లేచావ్?'' అడిగా డు.

''వచ్చి చాలా సేపైంది. త్వరగా ఇంటికెళ్ళాలి'' స్థిరంగా చెప్పింది.

''ఇంకొంచెం సేపు కూర్చో' నిన్ను నేను ముద్దు పెట్టుకోవాలనుకుంటున్నాను'' అని చెప్పడానికి అతని కి ధైర్యం సరిపోలేదు. నిరాశ నిండిన మనసుతో ఆమెతో కలిసి అడుగులేశాడు.

★★★

''డియర్ శ్రీ!

యౌవనంలో ఉడుకునెత్తురుండడం ఎంత సహజమో, వయసులో ఉన్న ప్రేమికుల మధ్య కోరికలుండడం కూడా అంతే సహజం. మనకి వచ్చిన కలని బట్టి చూస్తే ఇద్దర్లోనూ ఒకటే కోరిక చెలరేగుతోంది. ఆ కలని నిజం చేసుకోవాలని నాకు చాలా బలంగా అనిపిస్తోంది. నా ఆత్రానికి నీ అంగీకారం తోడైతే, నా అంత అదృష్టవంతుడు ఈ ప్రపంచంలో ఉండడు. ఈ మాటలన్నీ నీతో సూటిగా చెప్పలేక కాయితాన్ని ఆశ్రయించాను. నీకిష్టమైతే రేపు సాయంత్రం ఐదింటికల్లా మన కాలేజీ కాంపస్ వెనకున్న మామిడితోపులోకి వచ్చెయ్. అక్కడో చిన్న పర్ణశాల..అందులో ఏర్పాట్లూ! ఆపైన మన కల నిజమయ్యే క్షణాలూను..నీకిది ఇష్టమనీ, నాకోసం నువ్వొస్తావనీ మన కల నిజమవ్వాలనీ ఆశిస్తూ..

నీ

మిత్ర..''

ఉత్తరం చదవడం పూర్తయ్యేసరికి శ్రీలేఖ ముఖం సిగ్గుతో ఎర్రబడింది. చేతిలో ఉన్న ఉత్తరాన్ని మళ్ళీ చదివింది.

కల గుర్తొస్తే మనసు లాగుతోంది. రేపు సాయంత్రం ఐదు గంటలకి మామిడితోపులోకి చేరిపొమ్మని సలహా ఇస్తోంది. వసుమిత్ర వేడి ముద్దులూ గాఢాలింగనాల్లో సర్వం మరచిపొమ్మని శరీరం పరితపిస్తోంది. అంతలోనే వివేకం కళ్ళెర్ర జేస్తోంది. ఆడపిల్లవుసుమా! హద్దుల్ని మరవకు..అని హెచ్చరిస్తోంది. ఓవైపు...వసుమిత్ర సంగమాన్ని కాంక్షిస్తున్న మనసు! మరోవైపు దాన్ని వద్దంటున్న వివక్షణ! రెంటిమధ్యా ఎటూ తేల్చుకోలేని సందిగ్ధంలో శ్రీలేఖ!

రాత్రయింది. మంచం మీద పడుకున్న శ్రీలేఖలో ఏదో తెలియని అలజడి మొదలైంది. ఒళ్ళంతా వెచ్చని ఆవిర్లు. కళ్ళలో నిద్రలేమి సృష్టించిన ఎర్ర జీరలు. మనసులో వసుమిత్ర పట్ల కాంక్షావీచికలు! నిద్దరాని ఆ అర్ధరాత్రి తనకేం కావాలో, ఏది లభిస్తే తన మనసు ప్రశాంతంగా ఉంటుందో ఆమెకి




డా.కంభంపాటి
స్వయం ప్రకాష్
ఎం.డి.(ఆయుర్వేద)


సెక్సాలజిస్ట్ & ఇన్‌ఫర్టిలిటీ స్పెషలిస్ట్
(అమెరికాలో ప్రొ.జాన్‌మనీ వద్ద శిక్షణ పొందారు)

ప్రతి బుధవారం
కేరాఫ్ కల్పాఫార్మా,41-3-23,కృష్ణలంక,
బియ్యం కొట్ల బజార్ సెంటర్ వద్ద,విజయవాడ,
ఫోన్:521761 (ఉదయం 9 నుంచి రాత్రి 9గంటల వరకు)

హైదరాబాద్ క్లినిక్ + ఉత్తరాలు రాయాల్సిన చిరునామా:-
118-అమృతవిల్లే, యశోదా హాస్పటల్ఎదురుగా, రాజ్‌భవన్ రోడ్,
సోమాజీగూడ,హైదరాబాద్-82 (గురు, శుక్ర,శని, ఆది,సోమ, మంగళ వారాలు)
ఫోన్: 3322884,3328854 సెల్:98490-29947
E-Mail: swayamk @ hd2.vsnl.net.in aducation@hotmail.com

Adyకేషన్ పుస్తకం వెల రూ.75 - మగవారిలో సంతానలేమి పుస్తకం వెల రూ.27/-
విడుదలయ్యాయి. కావలసినవారు పై అడ్రసుకి M.O.చెయ్యండి.

డాక్టర్ గారి శీర్షికలు వార్త దిన పత్రిక ఆదివారం అనుబంధంలో 'నవీన కామసూత్ర', చిత్రం సినీ వార పత్రికలో 'సృష్టి, సరాగాలులో 'దాంపత్య జీవనం'గా వస్తున్నాయి. పాఠకులూ,సలహాలు కావలసినవారు చదువగలరు.
హార్మోన్ పరీక్ష, వీర్యస్కాన్ పరీక్ష లభించును.



అర్థమైంది. మర్నాడు మామిడితోపుకి వెళ్ళడానికి నిశ్చయించుకున్న తర్వాత తనే ఆమెకి హాయిగా నిద్ర పట్టింది.

★★★

తెల్లవారిన దగ్గర్నుంచీ..క్షణాలు గడుస్తున్న కొద్దీ.. ఆమెలో టెన్షన్ పెరిగిపోసాగింది. ఆలోచిస్తూనే ఇంటి పన్లూ ముగించుకుంది. శోభనపు పెళ్ళికూతుర్లా తయారయింది. ఆమె ఏర్పాట్లన్నీ ముగిసేసరికి సాయంత్రం నాలుగ్గంటలయింది. టైమ్ చూసుకుని మరో పావుగంటలో బయల్దేరాలనుకుంది. చేతికందిన నోట్‌బుక్ తీసుకుంది 'ఫ్రెండింటికి..' అంటూ తల్లికి చెప్పాల్సిన కథని కూడా పకడ్బందీగా మనసులోనే అల్లి పెట్టుకుంది.

ఇంకాస్సేపట్లో శ్రీలేఖ డైలాగ్స్ చెప్పాల్సి ఉండగా.. వీధిలో ఏదో కలకలం వినిపించింది. తన హడావిడిలో తనున్న శ్రీలేఖ దాన్నంతగా పట్టించుకోలేదు. ఆ కలకలం కేకలూ, ఏడుపులుగా రూపాంతరం చెందేసరికి ఆమె భృకుటి ముడిపడింది. అవన్నీ ఎదురింట్లోంచి విన్పిస్తూండడంతో ఎందుకో అనుమానం వచ్చింది. చేతిలోని నోట్‌బుక్‌ని అవతలపడేసి వీధిలోకి పరుగు తీసింది. అప్పటికే వీధి జనమంతా అక్కడ పోగయ్యారు. ఆ గుంపు మధ్య ఎదురింటి వనజ నిర్జీవంగా పడుంది. వనజ శవాన్ని చూసేసరికి శ్రీలేఖకి వెయ్యి ఓల్టుల షాక్ తగిలింది.

'వనజకి ఏమైంది? గంట క్రితం నాతో మాట్లాడింది కదా! అంతలోనే ఏం జరిగింది?' ఎవర్నయినా అడగాలనుకుంది. ఆమె అడగాలనుకున్న ప్రశ్నే వేరెవరో ఇంకెవర్నో అడిగారు.

''పురుగుల మందు తాగిందట!'' మరెవరో జవాబిచ్చారు.

''ఎందుకు?'' ఎవరిదో ప్రశ్న.

ఆ ప్రశ్నకి జవాబు 'ఫలానా ఇందుకు' అని బిగ్గరగా రాలేదు.

''కాలేజీలో ఎవర్నో ప్రేమించిందట! వాడు మోసం చేశాడు. ఈ పిల్ల నెల తప్పింది. ఆ విషయం ఇంట్లో తెలిస్తే చంపేస్తారని పురుగుల మందు తాగేసింది. చచ్చింది. అలాంటి వాడు పన్లు చేస్తే ఇలాంటి గతే పడుతుంది'' మనిషి పోయాక కూడా సానుభూతి చూపకుండా ఎవరివో గుసగుసలు.

వింటున్న ఆమెకి ఏదో అనిపించింది. వనజ, బి.ఎస్సీ సుధాకర్ కలిసి తిరగడం శ్రీలేఖ చాలాసార్లు చూసింది. మామూలు పరిచయమే అనుకుంది. కానీ అది ఇంతదూరం వెడుతుందనుకోలేదు. 'అయితే వనజని సుధాకర్ మోసం చేశాడన్నమాట'' మనసులోనే అనుకుంది.

''అయినా పిల్లలు చదువుకుని మనల్ని ఉద్ధరిస్తారన్న నమ్మకంతో కాలేజీకి పంపిస్తాంకానీ ఇలాంటి నిర్వాకాలు చేసి మనకి అప్రతిష్ట తెచ్చి పెడతారనుకుంటామా? ఏవిటి? మొత్తానికి దీని చదువు కాదు కానీ దాని ప్రాణం తీసుకుంది. వాళ్ళ కుటుంబం పరువూ పోగొట్టింది. ఇంకవాళ్ళు వీధిలో తలెత్తుకుని తిర్గగలరా?'' ఎవరిదో ఆవేదన అది!

వింటున్న శ్రీలేఖ అదిరిపడింది. ఆ మాటల్ని వాళ్ళు చచ్చిపోయిన వనజని ఉద్దేశించి అన్నా, అవి తనకి కూడా వర్తిస్తాయనిపించింది. అలా అనిపించడమే ఆలస్యం గిర్రున వెనక్కి తిరిగి ఇంట్లోకి వెళ్ళిపోయింది.

★★★

మామిడితోపులోకి ఎంటరయిన శ్రీలేఖని చూడగానే వసుమిత్ర కళ్ళు మెరిశాయి. హుషారుగా ఆమెకి ఎదురొచ్చి ''హార్టీ వెల్‌కమ్'' అన్నాడు.

''అదే మన పర్ణశాల!'' ఓ పక్కగా ఉన్న గుడిసె వైపు చూపిస్తూ చెప్పాడు.

దానివైపోసారి చూసి నిర్వికారంగా ఉండిపోయింది.

''రావేమో అనుకున్నా.. మొత్తానికి వచ్చావ్! సరే! పద వెడదాం'' అన్నాడు.

''నేను రాను. అసలు నేనొచ్చింది కలని నిజం చేసుకోవడానికి కాదు. కలని కలగానే ఉంచమని చెప్పడానికి'' ఠక్కున చెప్పేసింది శ్రీలేఖ. మొదట ఆమె మాటలు అతనికి అర్థం కాలేదు. తీరా అర్థమయ్యాకా తెల్లబోయాడు.

''ఎందుకని ఇలాంటి నిర్ణయం తీసుకున్నావ్?''

''ఎందుకంటే, ఆడబతుకు చుట్టూ ఈ సమాజం ఎన్నో లక్ష్మణరేఖలు గీసింది. ఆ గీతల్లో ఏ ఒక్క దాన్నీ దాటకూడదని శాసించింది. కానీ నా దృష్టిలో మా చుట్టూ ఉన్న రేఖల్లో కొన్నిటిని దాటితేగాని ఆడది బతకలేదు. మరికొన్నిటిని గౌరవించి అవతల ఆగితేగానీ మనుగడలేదు. అలా దాటకూడని వాటిలో పెళ్ళికి ముందు సెక్స్, విశృంఖల శృంగారం ఇవి కూడా ఉన్నాయని నా అభిప్రాయం! అంచేత నీతో కలిసి నేనీ తప్పు చేయలేను'' స్థిరంగా చెప్పింది. వసుమిత్రకి అసహనంగా అనిపించింది. నోటికి అందిన తాయిలం చేజారిపోయినట్టయ్యేసరికి ఒళ్ళు మండిపోయింది.

''అసలు నీ అభిప్రాయం అది కాదు. నా మీద నీకు నమ్మకం లేదు. అందుకే ఈ కథలన్నీ చెబుతున్నావు'' ఉక్రోషంగా అన్నాడు.

ఆ మాటలకి చిన్నగా నవ్విందామె.

''నువ్వు నామీద చాలా పెద్ద అస్త్రాన్నే ప్రయోగించావ్ మిత్రా! ఇప్పుడు నీమీద నాకు నమ్మకం ఉందని నిరూపించుకోవాలంటే నేను అమాంతం వచ్చి నీ కౌగిట్లో వాలిపోవాలి. నువ్వేం చేసినా అభ్యంతర పెట్టకూడదు. నీ కోరిక తీరేందుకు సహకరించాలి. కానీ అలా చేసిన మరుక్షణం నేను నా తల్లిదండ్రుల్ని మోసం చేసినదాన్నవుతాను. అదుగో.. అదే.. అదే నాక్కిష్టం లేదు. అర్థం చేసుకో!'' అనునయంగా అంది.

ఆమె మాటలు అతనికి అసలు రుచించలేదు. ఆ క్షణంలో..

ఆమె ప్రవర్తన వల్ల... ఓ మగాడిగా అతని అహం దెబ్బతింది. ఎలా అయినా ఆమెని పొంది తీరాలన్న పట్టుదల పుట్టింది. వసుమిత్రలోని దానవుడు మేల్కొన్నాడు.

''నువ్వు ఏం చెప్పినా నాకు అనవసరం. నామీద నమ్మకం ఉంటే లోపలికి రా! లేదంటే ఈ క్షణంలోనే వెళ్ళిపో! ఇక జీవితంలో మళ్ళీ నన్ను కలిసి పలకరించే ప్రయత్నం చెయ్యొద్దు!'' ఖచ్చితంగా చెప్పేశాడు.

అతని స్వరంలో ధ్వనించిన స్థిరత్వానికి ఆమె నివ్వెరబోయింది. ఆ వెంటనే తేరుకుంది.

''శరీరాన్ని కాంక్షించేది కామం అవుతుంది కానీ ప్రేమ కాదు. ప్రస్తుతం నీ మనసులో ఉన్నది కామమే! అంతే కాదు లోకానికి తెలియకుండా తప్పు చేసి దాన్ని కప్పిపుచ్చుకోవడం వేరు. మనస్సాక్షికి లోబడి నమ్మిన వాళ్ళని మోసం చెయ్యకుండా, తప్పు చెయ్యకుండా ఉండడం వేరు. నేను ఈ రెండో దాన్నే ఇష్టపడతాను. నా నిర్ణయం సబబనిపిస్తే మనసు మార్చుకుని రా! నీతి నియమాలు మనిషికి లక్ష్మణరేఖలయితే నిజాయితీ మనోనిబ్బరాలు రక్షణ రేఖలు. ఈ గీతల్ని దాటడం నీకూ నాకూ కూడా శ్రేయస్కరం కాదు'' చెప్పేసి ధీమాగా అక్కణ్ణుంచి కదిలింది శ్రీలేఖ.

ఆమెకి తెలుసు. వేడి దిగి ఆవేశం చల్లారిన మరుక్షణం అతను తన తప్పుని తెలుసుకుని తిరిగొస్తాడని. అలా రావాలన్నదే ఆమె కోరిక కూడా!

